బయ్యారంలో రహదారిపై కూలిన చెట్టు, తొలగిస్తున్న జీపీ సిబ్బంది

మహబూబాబాద్ రూరల్: బేతోలు గ్రామంలో లేచిపోయిన ఇంటి పైకప్పు

బయ్యారం : వర్షానికి బట్టీల్లో తడిసిన ఇటుకలు

బయ్యారం: రాయికుంట గ్రామంలో ఈదురు గాలులకు పైకప్ప లేచిపోవడంతో మిగిలిన గోడలు, ఇంట్లో ఉన్న సామగ్రి

1,873 ఎకరాల్లో దెబ్బతిన్న మామిడి

మహబూబాబాద్ రూరల్ : ఆదివారం రాత్రి జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షానికి మామిడి తోటలు దెబ్బతిన్నాయి. గార్ల, బయ్యారం, డోర్నకల్, కురవి, మరిపెడ, చిన్నగూడూరు మండలాల్లోని తోటల్లో మామిడి కాయలు రాలిపోయాయి. సోమవారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి మరియన్న ఆధ్వర్యంలో అధికారులు మండలాల వారీగా మామిడి తోటలను సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేశారు. జిల్లాలో 1,873 ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు విష్ణు, అనిత, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి రాలిన మామిడి తోటలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

బయ్యారం: విరిగి పడిన విద్యుత్ స్తంభాలను సరిచేస్తున్న సిబ్బంది

- ఈదురుగాలులతో తీవ్ర ఆస్తి నష్టం
- తడిసిన పంటలు, లేచిపోయిన ఇండ్ల పైకప్పులు
- కూలీన భారీ వృక్షాలు, విరిగిన విద్యుత్ స్తంభాలు
- 24 గంటలపాటు నిలిచిన కరెంటు సరఫరా
- మన్నెగూడెంలో కోళ్ల ఫాం కూలి 2400 కోళ్ల మృత్యువాత

గార్ల: సత్యనారాయణపురంలో రోడ్డుపై విరిగి పడిన చెట్లు


బయ్యారం: నేల వాలిన మక్కజొన్న పంట

వర్ష బీభత్సం

డోర్నకల్: మన్నెగూడెంలో గాలివానకు నేలమట్టమైన కోళ్ల ఫాం

బయ్యారం/ గార్ల/ మహబూబాబాద్ రూరల్, డోర్నకల్/ కేసముద్రం, ఏప్రిల్ 20 : ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో ఆదివారం రాత్రి జిల్లాలో కురిసిన భారీ వర్షం బీభత్సాన్ని సృష్టించింది. మహబూబాబాద్, బయ్యారం, గార్ల మండలాల్లో తీవ్ర ఆస్తినష్టాన్ని మిగిల్చింది. ముఖ్యంగా బయ్యారం మండలంలో ఈదురు గాలుల ప్రభావం ఎక్కువగా ఉండగా, సుమారు 3 గంటలపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. మక్కజొన్న చేన్లు నేలవాలగా, కొన్నిచోట్ల వరి పంట దెబ్బతిన్నది. మామిడి చెట్లు విరిగిపోయి కాయలు నేల రాలాయి. పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నేల రహదారులపై కూలడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. బలమైన ఈదురు గాలులకు ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. మొత్తంగా బయ్యారం మండలంలో 34 విద్యుత్ స్తంభాలు విరిగి పడడంతోపాటు 11 కేవీ వైర్లు తెగిపోవడంతో 24 గంటలపాటు కరెంటు సరఫరా నిలిచి పోయింది. విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన నూతన స్తంభాలు ఏర్పాటు చేసి కరెంటు సరఫరాను పునరుద్ధరించారు. మండలంలోని రాయికుంట, నామాలపాడు, బయ్యారం గ్రామాల్లో చాలా ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. రాయికుంట గ్రామానికి చెందిన కల్తి సామ్రాజ్యం, దుబ్బ నాగమణి, పూణేం శృతికి చెందిన ఇండ్ల పైకప్పులు లేచి పోవడంతోపాటు గోడలు కూలడంతో నిరాశ్రయులయ్యారు. సత్యనారాయణపురం గ్రామంలో మోటూరి రాధాకృష్ణ ఇంట్లోని కొబ్బరి చెట్టుపై పిడిగు పడి మంటలు చెలరేగాయి. అకాల వర్షం కారణంగా బయ్యారం మండలంలోని నామాలపాడు, కొత్తపేట, గంధంపల్లి, రాయికుంట గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలు, పెంకు ఫ్యాక్టరీలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వేసవి కాలం కావడంతో పెంకులు, ఇటుకల తయారీ ముమ్మరంగా సాగుతుండగా, అకాల వర్షం వారికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఇటుక బట్టీల్లో ఇటుకలు తయారు చేసి, కల్లంలో ఆరపెట్టి అనంతరం కాల్చుతారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో ఇటుకలను కాపాడేందుకు పట్టాలు కప్పినా ఫలితం లేకుండా పొయింది. బలంగా ఈదురు గాలులు వీయడంతో ఇటుకలు తడిసిముద్దయ్యాయి. ఒక్కో బట్టీలో 30 వేల నుంచి వేల 50వేల వరకు ఇటుకలు తడిసి పోగా, కొన్ని చోట్ల కాలుతున్న బట్టీలు కూడా వర్షానికి ఆరిపోవడంతో ఇటుకలు పాడయ్యాయి. సుమారు రూ.50 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు ఇటుకబట్టీల యజమానులు వాపోతున్నారు. గార్ల మండల కేంద్రం తోపాటు సీతంపేట, మర్రిగూడెం, పోచారం, అంకన్నగూడెం గ్రామాల్లో భారీ వర్షానికి చేతికొచ్చిన వరి పొలాలు దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లో కాయలు పూర్తిగా రాలిపోయాయి. పినిరెడ్డిగూడెంలో ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. గుంపెళ్లగూడెం, సత్యనారాయణపురం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో ఆదివారం అర్ధరాత్రి వరకు కరెంటు నిలిచిపోయింది. సీతంపేటకు చెందిన గడ్డిపాటి రాజారావు మామిడితోటలో కాయలు పూర్తిగా రాలిపోయాయి. మహబూబాబాద్ మండలం బేతోలు గ్రామంలోని బీసీ కాలనీలో విద్యుత్ స్తంబాలు విరిగిపడ్డాయి. బలంగా వీచిన గాలులకు ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. కరెంటు స్తంభాలకు సిబ్బంది మరమ్మతు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. 'గాలివానకు ఇల్లు మొత్తం ఆగమైంది.. ఇంటి రేకులు మొత్తం లేచిపోయాయి.. ప్రభుత్వం ఆదుకోవాలని' బేతోలు గ్రామానికి చెందిన పూసపాటి స్వరూప కోరారు. డోర్నకల్ మండలం మన్నెగూడెంలో తేజావత్ నెహ్రూ చెందిన కోళ్లఫాం కూలి 2400 కోళ్లు మృతి చెందాయి. 45 బస్తాల దాణా తడిసిముద్దయ్యింది. సుమారు రూ.1.30లక్షల నష్టం వాటిల్లినట్లు నెహ్రూ తెలిపారు. పెరుమండ్ల సంకీస, వెన్నారం, చిలుకోడు, గొల్లచర్ల, మన్నెగూడెం గ్రామాల్లో 250 ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో గాలివానకు చెట్లు విరిగిపడడంతో కరెంటు సరఫరాకు అంతరాయం కలిగింది.

డోర్నకల్: నేలరాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న మండల అధికారి అనితశ్రీ

గార్ల: ఈదురు గాలులకు గుంపెళ్లగూడెంలో విరిగిన కరెంటు స్తంభం

'స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'కు ఎంజేపీ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దంతాలపల్లి, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థులు స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటరమణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 46 మంది ఎంపిక కాగా, వారిలో దంతాలపల్లి ఎంజేపీ పాఠశాల నుంచి సిద్ధు వైశాంత్, సాయివర్షిత్, రిషి ఉన్నతుల తెలిపారు. వీరికి యాదాద్రి జిల్లా అనంతారం ఎస్‌వోఈ పాఠశాలలో ఇంటర్ వరకు అన్ని వసతులతో ఉచితవిద్య అందిస్తారని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **SAVURE KAMALA** (New Name), previously called **MODE RAJITHA** (Old Name), and residing at H.No. 1-68, Peddapur Village, Athmakur Mandal, Hanumakonda Dist.-506342, T.S., India. and solemnly declare.

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly. Cell: 8121554649

NTW-323199

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 22 : విద్యార్థుల ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. సోమవారం మండల శివారులోని జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. మ్యాథ్స్, ఆంగ్లం, సైన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చదువుతోపాటు క్రీడలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచాలన్నారు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గుగులోత్ కిషన్‌నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లెనిన్ ఆశయసాధన కోసం పనిచేద్దాం

నర్సింహులపేట, ఏప్రిల్ 22 : లెనిన్ ఆశయసాధన కోసం పనిచేద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకయ్య అన్నారు. సోమవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాకర్, యాకసాయిలు, లింగయ్య, సాయి, గణేశ్, నరేశ్, సుభాశ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

సింధూర కీర్తి

ప్రణవి

కురవి, ఏప్రిల్ 22 : హైదరాబాద్ మియాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 25 నుంచి 27వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాస్కెట్ బాల్ పోటీలకు మండలంలోని మోద్గుల గూడెం హైస్కూల్‌కు చెందిన రాసాల సింధూర కీర్తి, రాగం ప్రణవి ఎంపికైన ట్లు హెచ్ఎం ఎం సత్యనారాయణాచారి తెలిపారు. 20వ తేదీన మహబూబాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు, పీఈటీ కాశీనాథ్‌ను అధ్యాపక బృందం అభినందించింది.

కాంగ్రెస్ పార్టీ దళితులను గౌరవించ లేదు

- నార్త్‌లో ఒక్క సీటు కూడా గెలవదు
- కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 22 : దేశంలో మహిళలు, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. సోమవారం ఆయన బీజేపీ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో కేంద్రన్యాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. 70 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులను ఏమాత్రం గౌరవించ లేదన్నారు. నార్త్‌లో ఒక్క సీటు గెలవదన్నారు. ఎన్నికల తర్వాత మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్‌రెడ్డి, ధర్మారావు, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

కొమురయ్య(ఫైల్)

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

గార్ల, ఏప్రిల్ 22 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోడెం కొమురయ్య (73) సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొమరయ్య మరణ వార్త తెలుసుకున్న ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ సోమవారం కొమురయ్య మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ రమేశ్, నాయకులు గాజుల గణేశ్, రాధాకృష్ణ, బుడిగ మురళి, ఖధీర్‌బాబా, సంగిశెట్టి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీపీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 22 : మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి, గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మనువాదానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మోదీ ప్రభుత్వం ప్రజల మధ్య అంతరాలను సృష్టిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, పైండ్ల యాకయ్య, చిత్తారి సోమన్న, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రమ దోపిడీని అంతం చేయాలి

గంగారం, ఏప్రిల్ 22 : శ్రమ దోపిడీని అంతం చేయడమే సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా లక్ష్యమని ఉమ్మడి మండల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని పందెం, కోడిశలమిట్ట, గంగారం గ్రామాల్లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా 55వ ఆవిర్భావ దినోత్సవం, లెనిన్ జయంతి పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యకర్తలు జెజ్జరి కన్నయ్య, శివ కృష్ణ, సందీప్, శివ పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న ప్రభాకర్

ట్రాక్టర్ ఢీకొట్టడంతో విరిగిపడిన విద్యుత్ స్తంభం

ట్రాక్టర్ తగిలి విరిగిన స్తంభం

దంతాలపల్లి, ఏప్రిల్ 22: ట్రాక్టర్ తగిలి విద్యుత్ స్తంభం విరిగిన పెను ప్రమాదం తప్పిన ఘటన మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామంలోని పెద్ద చెరువులో ఉపాధి పనులు జరుగుతుండగా, రైతుల తమ వ్యవసాయ పొలాల కోసం రేగడిని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో మూలమలుపు వద్ద ఓ ట్రాక్టర్ అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో స్తంభం విగిరి కిందపడిపోయింది. స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచార మివ్వగా, వెంటనే కరెంటు సరఫరా నిలిపివేడయంతో పెను ప్రమాదం తప్పింది.

పెద్దవంగర: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఘనంగా ధరిత్రి దినోత్సవం

దంతాలపల్లి, ఏప్రిల్ 22: ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులకు వృక్ష సంపద దాని ఆవశ్యకతను తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటి పెంచాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమాతను రక్షించాలి..

పెద్దవంగర: భూమాతను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నోడల్ హెచ్ఎం బీ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు మొక్కలను అందించి, ప్రతిజ్ఞ చేయించారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు యాకన్న, అంజయ్య, సదయ్య, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న ఎన్సీడీ జిల్లా అధికారి నాగేశ్వరరావు

అసంక్రమిత వ్యాధులపై దృష్టి సారించాలి

కురవి, ఏప్రిల్ 22: అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎన్సీడీ జిల్లా అధికారి డాక్టర్ నాగేశ్వరరావు ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డయాబెటిక్, హైపర్‌టెన్షన్ కలిగిన వారికి ప్రతినెలా తప్పనిసరిగా పరీక్షలు చేసి, మందులు అందించాలన్నారు. ఇతర అసంక్రమిత వ్యాధులు రాకుండా ఆరోగ్య జీవనశైలి అలవర్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కురవి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విరాజిత, సీహెచ్‌వో కృష్ణారావు, ఎస్ వీవో వడ్డె శ్రీనివాస్, హెచ్ఈవో గౌసుద్దీన్, శ్రీధర్ పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, ఏప్రిల్ 22 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని నల్లెల్ల గ్రామశివారు సూరతండాలో బొడ్రాయి ప్రతిష్ఠ, ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట నాయకుడు పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, చంద్రారెడ్డి ఉన్నారు. మొగిలిచర్ల గ్రామానికి చెందిన గుడిబోయిన వీరభద్రం మృతిచెందగా, విషయం తెలుసుకున్న రెడ్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న రెడ్యానాయక్

శివాలయానికి వెండి కలశం అందజేత

గూడూరు, ఏప్రిల్22 : మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయానికి బీఆర్ఎస్ రాష్ట్రనేత బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వెండి కలశం అందజేశారు. భరత్‌కుమార్‌రెడ్డి సోదరుడు వేణుగోపాల్‌రెడ్డి కుమారుడు తరుణ్‌రెడ్డి అమెరికాలో ఉన్నత చదువులు చదువుతున్నాడు. తాను అనుకున్న కోరిక నెరవేరడంతో ఆలయంలోని శివలింగంపైన ఉండే వెండి కలశాన్ని కుటుంబ సభ్యుల ద్వారా ఆలయ కమిటీ చైర్మన్ ఏపూర్ రవీందర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తులసీరాం, ఆగారెడ్డి, సీతారంరెడ్డి పాల్గొన్నారు.

వెండి కలశం అందిస్తున్న బీరవెల్లి కుటుంబ సభ్యులు

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

యూనియన్ బ్యాంకు జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్

కురవి(సీరోలు), ఏప్రిల్ 22 : యూనియన్ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జోనల్ కార్యాలయం జీఎం అజయ్ అన్నారు. సీరోలు మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు నూతన భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి, అందే సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వెంకట్‌రెడ్డి, వరంగల్ రీజినల్ హెడ్ సత్యం, డిప్యూటీ రీజనల్ హెడ్ మహేశ్, శివాలయ వెంకటేశ్వర ట్రస్టు చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ సంతూలాల్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకును ప్రారంభిస్తున్న జీఎం అజయ్‌కుమార్, రీజనల్ హెడ్ సత్యం, మాజీ ఎమ్మెల్సీ వెంకట్‌రెడ్డి